ప్రజాశక్తి

గురువారం 30 జనవరి 2025 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఒక్కో కమ్యూనిస్టు కథ.. వంద రామాయణాలతో సమానం..!

ప్రజా వాగ్గేయకారుడు,తెలంగాణ ఎంఎల్‌సి గోరేటి వెంకన్న

మాట్లాడుతున్న ప్రజా వాగ్గేయకారుడు, తెలంగాణ ఎంఎల్‌సి గోరేటి వెంకన్న

ప్రజాశక్తి-నెల్లూరు

జగతి ఉన్నంత వరకూ కమ్యూనిజం జీవించి ఉంటుందని ప్రజావాగ్గేయ కారుడు, తెలంగాణ ఎంఎల్సి గోరేటి వెంకన్న అన్నారు.ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో నెల్లూరు నగరంలో సిపిఎం రాష్ట్ర 27 మహాసభలను పురస్కరించుకొని ముత్తుకూరు గేట్ సెంటర్‌లో సింహపురి సాంస్కృతి ఉత్సవాల ముగింపు రోజు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమ జీవుల వల్లనే దేశ సంపద పెరిగిందన్నారు.కమ్యూనిస్టులు హింసావాదులు కాదని, హింసకు సమాధానంగా తమ నెత్తురుతో ప్రాణ త్యాగాలకు పాల్పడిన వారు మహాయోదుల చరిత్ర కలిగినది కమ్యూనిజం అన్నారు. కమ్యూనిస్టులు నిరంకుశులు కాదని, అందుకు సమాధానం కార్మిక వర్గ ప్రజాస్యామం అన్నారు.హింసకు త్యాగం..నిరంకుశానికి ప్రజాస్వామ్యం.. దుర్మార్గానికి మానవత్వం..దీనికోసమే పుచ్చలపల్లి సుందరయ్య.. నంబూద్రిపాద్.. చంద్ర రాజేశ్వరరావు..సర్వదేవబట్ల రామనాథం..ప్రమోద్‌దాస్ గుప్తా..జ్యోతిబసు.. ఏకే గోపాలన్.. భీమిరెడ్డి నరసింహారెడ్డి, నర్రా రాఘవరెడ్డి..మల్లు స్వరాజ్యం, జక్కా వెంకయ్య ఇలా ఎంతో మంది త్యాగదనులున్నారన్నారు. ఒకొక్కరి చరిత్ర రామాయణంలో రాముని కథవలే రామభక్తులు ఏ విధంగా పులకిస్తారో.. ఒక్కొక్క కమ్యూనిస్టు జీవిత చరిత్ర వంద రామాయణాలకు ధీటుగా ఉంటుందని గుర్తు చేశారు.కమ్యూనిజానికి తత్వం ఉందన్నారు.నిజం ఎక్కడుంటే కమ్యూనిజం అక్కడ ఉంటుందన్నారు. తొలుత సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా డప్పుల విన్యాసం, కోలాటం, ఏకలవ్య నృత్యరూపకం, శాస్త్రీయ నృత్యాలు, పలు కళారూపాలు చూపరులను ఆకట్టుకున్నాయి.కార్యక్రమానికి సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగేశ్వరారవు అధ్యక్షత 2లో

సాంస్కృతికోత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ప్రేక్షకులు

ముగిసిన సాంస్కృతిక సంబ్రంభం.. 2లో

గళమెత్తి.. చిందేసి.. ఉర్రూతలూగించి..! 8లో

ఇంటర్ పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం

5 నుంచి ప్రాక్టికల్స్

మాట్లాడుతున్న డిఆర్‌ఒ

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో మార్చి 1 నుంచి జరిగే ఇంటర్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఉదయభాస్కర్‌రావు సూచించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని డిఆర్ఒ చాంబర్‌లో ఇంటర్ పరీక్షలపై కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. డిఆర్ఒ ఉదయభాస్కర్‌రావు మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలకు సర్వంసిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఫిబ్రవరి 5వ తేదీ నుంచి ఇంటర్ ఒకేషనల్, 10వ తేదీ నుంచి ఇంటర్ జనరల్ ప్రాక్టీకల్స్ ఫిబ్రవరి 20వ తేదీ వరకు జరుగుతాయన్నారు. మార్చి 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఇంటర్ సాధారణ పరీక్షలు నిర్వహించేందుకు ఇంటర్‌బోర్డు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ప్రధానంగా పరీక్షల సమయంలో పరీక్షాకేంద్రాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్‌శాఖ అధికారులను ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో ప్రథవ ంచికిత్స కేంద్రాలను ఏర్పాటుచేయాలని డిఎం అండ్‌హెచ్‌వోకు సూచించారు. పరీక్షా పత్రాలను జిల్లా కంట్రోల్ రూం నుంచి సెంటర్లకు పటిష్ట భద్రత మధ్య తరలించాలని, పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ 2లో

ఇద్దరు నిందితులు అరెస్టు

ప్రజాశక్తి -నెల్లూరు

బాలికకు మాయమాటలు చెప్పి తీసుకెళ్లి అస భ్యకరముగా ప్రవర్తించిన నిందితుడు, సదరు బాలి కను తీసుకెళ్లి అత్యాచారం చేసిన మరొక నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసినట్లు నగర డిఎస్పీ పి.సింధు ప్రియ పేర్కొన్నారు. బుధవారం సంతపేట పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో మీడియాకు ఆమె వివరాలు వెల్లడించారు. ఈ కేసు కు సంబంధించిన గిద్దలూరు గ్రామానికి చెందిన దండే నిరంజన్, భక్తవత్సల నగర్ ప్రాంతానికి చెందిన పెంచల పథ్విలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో నిందితులను అరెస్టు చేసేందుకు ప్రతిపను కనపరిచిన పోలీస్ అధికారులను సిబ్బందిలను ఎస్పి అభినందించినట్లు వెల్లడించారు

వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి ప్రియా వందన్

మా ఆత్మీయునికి అశృ నివాళులు

మాకు అత్యంత ఆప్తులు..
స్నేహశీలి.. మృధుస్వభావి..
మంచి మనసున్న
మహోన్నత వ్యక్తి..
కీ॥శే॥శ్రీ వెంగళశెట్టి వెంకటయ్య గారి
అకాల మరణానికి చింతిస్తూ..
వారి ఆత్మకు శాంతిచేకూరాలని
ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ..
వారి కుటుంబ సభ్యులకు
మా ప్రగాఢ సానుభూతి
తెలియజేస్తూ..
శోకతప్త హృదయాలతో..

కీ॥శే॥శ్రీ వెంగళశెట్టి వెంకటయ్య గారు
(మండల సీనియర్ TDP నాయకులు, Ex.,ఛైర్మన్, మారంరెడ్డిపల్లి PACS)
సంగసానిపల్లి గ్రామం, సీతారామపురం మండలం

ముత్తంశెట్టి చెన్నకేశవులు
మాజీ టిడిపి మండల కన్వీనర్
సీతారామపురం

బోగినేని కాశీరావు
నాసేన - నావంతు రాష్ట్ర కమిటీ మెంబర్
సీతారామపురం

పిడుగు రమేష్
టిడిపి మండల ప్రధాన కార్యదర్శి
సీతారామపురం

వెంగళశెట్టి వెంకటేశ్వర్లు
టిడిపి మండల క్లస్టర్ ఇన్‌ఛార్జ్
సీతారామపురం

నీలి రత్తయ్య
ఊరచెరువు ఛైర్మెన్ సీతారామపురం

గెంటిన శేఖర్
మాజీ ఎంపిటిసి సింగారెడ్డిపల్లి గ్రామం
సీతారామపురం

తోట ఏడుకొండలు
విద్యాకమిటీ ఛైర్మెన్
జిల్లాపరిషత్ హైస్కూల్ సీతారామపురం

బోగినేని కాశీరత్నయ్య (గాంధీ)
జనసేన మండల నాయకులు
సీతారామపురం

ఒక్కో కమ్యూనిస్టు కథ.. వంద రామాయణాలతో సమానం..!

మొదటి పేజీ తరువాయి

వహించారు.కార్యక్రమంలో రేబాల శ్రీలక్ష్మి, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి ఎస్.అనీల్‌కుమార్, సాంస్కృతిక సంస్థ కన్వీనర్ ఎం.పుల్లయ్య, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి గండవరపు శేషయ్య, విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం

మొదటి పేజీ తరువాయి

అడిషనల్ కమిషనర్‌కు సూచించారు.ఆర్టీసీ అధికారులు పరీక్ష కేంద్రాలకు విద్యార్థులకు సకాలంలో చేరుకునేలా బస్సులను నడపాలని సూచించారు. అవసరమైన చోట ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఇంటర్ ప్రాక్టికల్స్, సాధారణ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ముందస్తు చర్యలు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చేపట్టాలని అధికారులకు సూచించారు.

141 సెంటర్లలో ఇంటర్ ప్రాక్టికల్స్

తొలుత ఆర్ఐవో శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో 141 సెంటర్లలో ఇంటర్ ప్రాక్టికల్స్, 79 సెంటర్లలో ఇంటర్ సాధారణ పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇంటర్ ప్రాక్టికల్స్‌కు 25782 మంది విద్యార్థులు, ఇంటర్ పరీక్షలకు 54200 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు ఆయన చెప్పారు. ఇంటర్ పరీక్షలకు సంబంధించి ఏవైనా సందేహాలుంటే విద్యార్థులు కాల్ సెంటర్ నెంబరు 0861-2320312లో సంప్రదించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. పరీక్షల నిర్వహణకు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ సమావేశంలో మున్సిపల్ అడిషనల్ కమిషనర్ వై.ఒ.నందన్, డిఎం అండ్ హెచ్ఒ సుజాత, డిఇవో బాలాజీరావు, విద్యుత్‌శాఖ ఎస్ఈ విజయన్, జిల్లా వత్తివిద్యాశాఖాధికారి మధుబాబు ఉన్నారు.

కేసరగుంట వాసులతో మాట్లాడుతున్న డిఎస్‌పి బాలసుబ్రమణ్యం

కందుకూరులో కార్డెన్ సెర్చ్

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణంలోని కేసరిగుంట కాలనీలో డిఎస్‌పి సిహెచ్ వి బాలసుబ్రమణ్యం పర్యవేక్షణలో ఇద్దరు సిఐలు, ఐదుగురు ఎస్‌ఐలు, 55 మంది పోలీస్ సిబ్బందితో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ మంగళవారం అర్ధరాత్రి నిర్వహించారు.డిఎస్‌పి మాట్లాడుతూ ఈ కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లో సరైనటు వంటి ఆధార పత్రాలు లేని 37 బైకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కందుకూరు సిఐ కే. వెంకటేశ్వరరావు , గుడ్లూరు సిఐ మంగారావు, పలువురు ఎస్‌ఐలు పాల్గొన్నారు.

గుడ్లూరు రూరల్లో..

పలుచోట్ల పొలం పిలుస్తోంది..

గుడ్లూరు రూరల్ :మండలంలోని చిమిడి పాడు, పొట్లూరు రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామాలు బసటువంటి స్వర్ణాజీ పురం పాజర్ల గ్రామాలలో మండల వ్యవ సాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిం చారు. సహాయ వ్యవసాయ సంచాలకులు అన సూయ పాల్గొని రైతులకు సూచనలు చేశారు.

పైప్‌లైన్‌కు మరమ్మతులు..

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - వలేటివారిపాలెం :మండలంలోని కొండసముద్రం కొత్తూరులో పగిలి పోయిన పైపులైనుకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏ ఈ బి శిరీషా సిబ్బందిని ఆదేశించారు. బుధవారం ప్రజాశక్తిలో "పైపులైను పగిలి.. తాగునీరు వద్దా.!" వార్తకు అధికారులు స్పందించారు. ఎంపిడిఒ కె నరేంద్ర దేవ్ సూచనలతో ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ బి శిరీషా, కొండసముద్రం పంచాయతీ కార్యదర్శి యు శారద, స్థానిక సిబ్బందితో కలిసి కొత్తూరులో పగిలిపోయి ఉన్న తాగునీటి పైపులైన్‌ను అధికారులు పరిశీలించారు. సమస్యను స్థానిక గ్రామ సర్పంచ్ మన్నం వెంగమ్మ-వెంకట రమేష్ దృష్టికి తీసుకెళ్లారు. మూడు చోట్ల పైపులైను పగిలి లీకులు ఉన్నట్లు అధికారుల పరిశీలనలో గుర్తించారు. తొలుత ఈ మూడు లీకులకు మరమ్మత్తులు చేపట్టి గ్రామస్తులకు నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామని చెప్పారు. సర్పంచ్ ప్రతినిధి మన్నం రమేష్ జెసిబిని పంపి కాలువను మొత్తం తవ్వి పైపులైన్ నాణ్యతను పరిశీలిస్తామన్నారని తెలిపారు.ఉప సర్పంచ్ కొల్లి నరసింహం, సచివాలయం ఇంజనీరింగ్ సహాయకులు జె శ్రీనాథ్ ఉన్నారు.

రైతు ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి -సైదాపురం :సైదాపురం మండలం, కమ్మవారిపల్లి గ్రామానికి చెందిన యాటగిరి శివయ్య(42) రైతు ఆత్మహత్య చేసుకున్న ఉదంతం బుధవారం జరిగింది. వివరాల మేరకు కమ్మవారి పల్లి గ్రామంలో ప్రభుత్వ భూమిలో అదే గ్రామానికి చెందిన బిసిలు, గిరిజనులు ప్రభుత్వ భూమిలో 16 ఏళ్ల నుంచి నిమ్మ చెట్లు సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.అందులో యాటగిరి శివయ్యకు సంబంధించిన భూమిలో మైనింగ్ కు అనువైన భూమిగా ఉంది. దీంతో అధికారులు తమకు జీవనాధారమైన నిమ్మ తోటతో తమకు సంబంధం లేదని పలుమార్లు అధికారులు శివయ్యకు చెప్పారు. దీంతో దిక్కుతోచని స్థితిలో తమ కొడుకు ఆత్మహ త్యాయత్నానికి పాల్ప డ్డారని బాధితుడి తల్లి తెలిపింది.

స్కానింగ్ సెంటర్లలో తనిఖీ

వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న డాక్టర్ రజని

ప్రజాశక్తి -కందుకూరు :పట్టణంలోని స్కానింగ్ సెంటర్లో లింగ నిర్ధారణ పరీక్షలు చేయకుండా చట్టాన్ని అమలు చేయాలని జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజని తెలిపారు. కందుకూరు పట్టణంలోని స్కానింగ్ సెంటర్లను రజనీ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.రికార్డులను ఆమె పరిశీలించారు. రజనీ మాట్లా డుతూ స్కానింగ్ సెంటర్లు, ఆసుపత్రుల యజమానులు లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా బాధ్యత తీసుకోవాలని చెప్పారు. ఈ తనిఖీలలో హెచ్ఈఓ ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

సలహా సంఘంలో సూచనలు

ఆడపిల్ల ప్రతి ఇంటికి మహాలక్ష్మి అని జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజని అన్నారు. బుధవారం స్థానిక జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జరిగిన సబ్ డివిజన్ లెవెల్ సలహా సంఘ సమావేశంలో ఆమె సిబ్బందికి పలు సూచనలు చేశారు.. లింగనిర్ధారణ నిరోధక చట్టం 1994 విధిగా అమలు చేసే విధంగా ఉండాలని సూచించారు. డాక్టర్ శైలజ, డాక్టర్ రమా ప్రియం, డాక్టర్ తులసీరామ్, ఏఎస్ఐఒ ప్రసాదు ,ఐసిడిఎస్ సూపర్వైజర్ షకీలా బేగం ఉన్నారు.

ఎంఎల్ఎ నాగేశ్వరరావును కలిసిన ఆర్యవైశ్యులు

ప్రజాశక్తి-కందుకూరు :ఇటీవల గుడ్లూరు మండల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన అమరా మాల్యాద్రి బుధవారం ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావును స్థానిక టిడిపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సన్మానించారు. ఆర్యవైశ్యులకు కూటమి ప్రభుత్వం అన్ని విషయాల్లో సహాయ సహకారం ఇస్తుందని తెలిపారు. వైస్ ప్రెసిడెంట్ ఎయిర్టెల్ చిన్న, ప్రధాన కార్యదర్శి గరటయ్య, బిజెపి నాయకులు ఇన్నమూరి సుధాకర్ రావు, కందుకూరు ఆర్యవైశ్య నాయకులు

మురారిశెట్టి సుధీర్ కుమార్, చక్కా వెంకట కేశవరావు, కోటా కిషోర్ బాబు, కంకణాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ట్రై సైకిల్ పంపిణీ

ప్రజాశక్తి -వలేటివారిపాలెం :మండలంలోని పోలినేనిపాలెంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న బొగ్గవరపు నాగ వెంకట భవ్య వికలాంగురాలికి నలదలపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు బీరకాయల మాధవరావు ఆధ్వర్యంలో గణిత ఉపాధ్యాయులు కే.సుధాకర్ రావు, ఆంగ్ల ఉపాధ్యాయుడు టిఎస్ఆర్ మూర్తి, సైన్సు ఉపాధ్యాయుడు కే గిరిబాబు, సోషల్ స్టడీస్ ఉపాధ్యాయుడు ఎస్ రమేష్ కలిసి రూ 6000/-లు విలువచేసే వీల్ చైర్ ను బహూ కరించారు. పాప తల్లిదండ్రులు వెంకటేశ్వర్లు అలివేలమ్మ వారికి కృతజ్ఞతలు తెలిపారు. పోలినేని పాలెం అప్పర్ ప్రైమరీ కోటకొండ ప్రైమరీపాఠశాల ప్రధానోపా ధ్యాయుడు కోట కొండ శామ్యూల్ దాతలను అభినందించారు.

అల్పాహారం పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు :శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి అన్నదాత సుఖీభవ కార్య క్రమంలో భాగంగా బుధవారం విజయవాడకు చెందిన పగడాల అంజనాదేవి పుట్టినరోజు సందర్భంగా వారి సహకారంతో స్వర్ణ స్వయం రక్ష మానసిక దివ్యాంగుల ఆశ్రమంలోని పిల్లలతో కేక్ కట్ చేసి, అల్పాహారం పంపిణీ చేశారు. ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడారు. శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు, కోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ల గైర్హాజరు

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరులో ఉపాధి హామీ పథకంపై వారానికి ఒకసారి ఉన్నతాధి కారులతో జరుగుతున్న సమీక్షకు ఎక్కువమంది ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరుకాకుండా డుమ్మా కొట్టారు. మండలంలో ఉన్న 23 గ్రామ పంచాయతీలకు సంబంధించి 23 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు నలుగురు టెక్నికల్ అసిస్టెంట్లు కార్యా యంలో పనిచేసే సిబ్బంది మొత్తం 40 మంది హాజరు కావలసి ఉండగా కేవలం పది మంది మాత్రమే హాజరయ్యారు. ఎంపిడిఒ కార్యాలయంలో మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభించిన జిల్లా ఉన్నతాధి కారులతో టెలి కాన్ఫరెన్స్ సమావేశం జరిగింది. కేవలం పదిమంది హాజరు కావడంతో మొక్కుబడిగా సాగింది.

శాంతిభద్రతల విషయంలో రాజీలేదు..

ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణ శాంతి భద్రత విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడేది లేదని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలో బుధవారం స్థానిక పోస్ట్ ఆఫీస్ సెంటర్, పట్టణంలోని 43 ప్రాంతాల్లో సుమారు 10 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు ఎంఎల్ఎ నాగేశ్వరరావు ప్రారంభించారు. పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఇంటూరి మాట్లాడారు. కందుకూరు పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా వ్యాపార స్థావరాలు, ముఖ్యమైన మార్గాలు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో సీసీ కెమెరాల ఏర్పాటు చేసినట్లు ఎంఎల్ఎ తెలిపారు.డిఎస్పి బాలసుబ్రమణ్య మాట్లాడుతూ పట్టణంలో సిసి కెమెరా ఏర్పాటులో ఎమ్మెల్యే తీసుకున్న చొరవ వల్లే పట్టణంలో త్వరగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సి.సి కెమెరాల ఏర్పాటు కృషి చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని డిఎస్పి సన్మానించారు. పట్టణ సిఐ వెంకటేశ్వర్లు, గుడ్లూరు సిఐ మంగారావు, పట్టణ ఎస్ఐ సాంబశివరావు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు మండల పార్టీ అధ్యక్షులు నార్ని రోశయ్య , కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు ఉన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ నాగేశ్వరరావు

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- ఉలవపాడు

మండలంలోని కరేడు ర్యాంప్ వద్ద బుధవారం పి.టి.పి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ సిపిఎం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 3వ తేదీన నెల్లూరులో జరుగుతున్న సిపిఎం 27 రాష్ట్ర మహాసభల బహిరంగ సభ గోడ పత్రికలను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జి.వి.బి కుమార్ పి టి పి యూనియన్ ఆఫీస్ బ్యాలెన్స్ సవరం శ్రీని వాసులు గంజి శ్రీనివాసులు, చిలకా శ్రీని వాసులు, పి మస్తాన్, బి.ఆర్ సుబ్బ రామయ్య,ఉమ్మడిబ్రోలు వెంకట సుబ్బయ్య, పిగిలి భారతి, కళ్ల గుంట వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

అనంతరం టిడిపి ఆఫీస్ బ్యాలెన్స్ సమావేశం జరిగింది ఫిబ్రవరి 3న సిపిఎం బహిరంగ సభకు ఫ్యాక్టరీ కార్మికులందరినీ సమీకరించి భారీ ఎత్తున నెల్లూరు సభకు వెళ్లాలని తీర్మానం చేశారు. అనంతరం యాజమాన్యాన్ని కలిసి అనుమతి కోరారు.

ఉచిత పశువైద్య శిబిరం

ప్రజాశక్తి-కందుకూరు

మండలంలోని ఓగూరులో ఉచిత పశు గర్భకోస, ఉచిత పశు ఆరోగ్య శిబిరము బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ముఖ్య కార్య నిర్వాహనాధికారి డాక్టర్ చంద్రశేఖరరావు పాల్గొన్నారు.

మేలు జాతి పశువులు అభివద్ధి చెందాలి అంటే పశు గాణాభివద్ధి సంస్థ ద్వారా సరఫరా చేసే మూర్రా జాతి బుల్ నుండి సేకరించిన నాణ్యత గల కుత్రిమ గర్భధారణ ఇంజెక్షన్స్ వాడటం వల్ల పశు సంపద, పాలదిగుబడి పెరిగి రైతులకు లాభదాయకంగా ఉంటుందని పశుపోషకులకు సూచించారు.పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు డాక్టర్ జి. శ్రీధరరావు మాట్లాడారు.

మండల పశు వైద్యులు డాక్టర్ యస్. సుధాకర్ ముందులు పంపిణీ చేశారు. పశు వైద్య సిబ్బంది ఎస్‌కె.వెంకటేశ్వర్లు, జి. విజయ్ సాగర్, పశు వైద్య సహాయకులు షాజహాన్ , ప్రశాంతి, శరణ్య భరత్,సుహాస్,శోభన్ బాబు ,వేణు, లోకేష్, ఓగూరు గ్రామ నాయకులు చల్లా. నాగేశ్వరరావు ఉన్నారు.

పత్రికా ప్రకటన

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, సంగం మండలం, కొరిమెర్ల గ్రామ పంచాయితీకి సంబంధించిన కొరిమెర్ల ఉత్తర చెరువు బహిరంగ వేలంపాట **తేది:03-02-2025** దినమున **ఉదయం 11 గం॥లకు** గ్రామ సచివాలయం వద్ద నిర్వహించబడుతుంది. సదరు బహిరంగ వేలం నందు పాల్గొనుటకు డిపాజిట్ **రూ.5,000/-లు** చెల్లించవలెను. గ్రామ పంచాయితి మద్దతు ధర **రూ.35,000/-** మాత్రమే.

ఎం.సుధాకర్, పంచాయితీ సెక్రటరీ
కొరిమెర్ల గ్రామ పంచాయితీ
సంగం మండలం,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

CHANGE OF NAME

I, **GUNNAM CHINNA RAO** (New Name), **S/O GUNNAM NAGAIAH** previously called **GUNNAM CHINNAIAH (OLD NAME)** residing at **Vasanthapuram, Veguru, Kovur Mandal, SPSR Nellore Dist., Andhra Pradesh - 523 137**, India, Now changed my name from **GUNNAM CHINNAIAH** (Old Name) to **GUNNAM CHINNA RAO** (New Name). Henceforth I will be called as **GUNNAM CHINNA RAO** (New Name) for all purpose.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-నెల్లూరు

రూరల్ నియోజకవర్గం పరిధిలోని 26,28 డివిజన్లలో రూ.2.60లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. బుధవారం రోడ్లు, డ్రైన్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలు ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజల్లో ఉండటం నాకు ఇష్టమన్నారు. ఎన్నికలవరకే రాజకీయాలు. ఎన్నికల తరువాత రాజకీయ జెండాలు లేకుండా అభివద్దే అజెండాగా పనిచేద్దామని పిలుపు నిచ్చారు. రూరల్ నియోజకవర్గంలో కక్ష సాధింపులు, రాజకీయ వేధింపులు ఉండవని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో టెంకాయలు కొట్టి, పనులు ప్రారంభించలేదని, అయితే ఈ ప్రభుత్వ హయాంలో తాను టెంకాయ కొట్టి, శంకుస్థాపన చేశానంటే పనులు ప్రారంభిస్తున్నా మన్నారు. రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరుగుతున్న తీరును ఒక్కసారి పరిశీలిస్తే ఒక

జాతరను తలపించే రీతిలో జరుగుతున్నా యన్నారు. ఈ కార్యక్రమంలో 26వ డివిజన్ కార్పొరేటర్ బూడిద సుప్రజ, 28వ డివిజన్ కార్పొరేటర్ చెక్క అహల్య, టీడీపీ నాయకులు బూడిద పురుషోత్తం యాదవ్, చెక్క సాయి సునీల్, శివాచారి, మల్లిబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, కష్ణా రెడ్డి, శాంతి నాయుడు, తోట శోభారాణి, గౌస్, జహీర్, నరసింహ, మాదవి, జావీద్, శంకర్, రఫీ, ఎజాస్, శీనయ్య, కాలేషా, కష్ణా రెడ్డి, ప్రవీణ్, సురేష్ రెడ్డి, సూరిబాబు, తోట దామోదర్, ముని శేఖర్ నాయుడు, మోహన్ నాయుడు, దొరబాబు, మోహన్ రెడ్డి, కుమార్, లక్ష్మి, శంకరయ్య, శ్రీనివాసులు రెడ్డి, బీజేపీ నాయకులు పెంచలయ్య, జనసేన నాయకులు ఉదయ్, సుచిత్ పాల్గొన్నారు.

టిడ్కో గృహ సముదాయంలో పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు

నగరపాలక సంస్థ పరిధిలోని స్థానిక 54వ డివిజన్ వెంకటేశ్వరపురం, మసీదు సెంటర్, లక్ష్మి స్ట్రీట్ ప్రాంతాలలో పర్యటించి, జనార్దన్ రెడ్డి కాలనీ టిడ్కో గహ సముదాయాల ప్రాంగణాన్ని కమిషనర్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడ్కో గహ సముదాయాల ప్రాంగణాలలో మౌలిక వసతులను మెరుగుపరచడంతోపాటు సచివా లయ ఏర్పాటు, హెల్ప్ డెస్క్, అర్బన్ హెల్త్ సెంటర్ ఆసుపత్రులను కూడా ఏర్పాటు చేయనున్నావ ని తెలిపారు. స్థానిక సచివాలయాన్ని టిడ్కో ప్రాంగణంలోకి మార్చేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. వెంకటేశ్వరపురం గహ సముదాయాల ప్రాంగణంలో హెల్ప్ డెస్క్ కేంద్రాన్ని నూతనంగా ఏర్పాటు చేసి లబ్ధిదారులకు సంబంధించిన సమాచారాన్ని, ఇతర వివరాలను అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గహ సముదాయాల ప్రాంగణంలో నిరుపయోగంగా ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ ను ప్రారంభించి అవసరమైన అన్ని వైద్య


పరిశీలిస్తున్న కమిషనర్

సేవలను అక్కడే అందించేలా చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు. డివిజన్ పరిధిలో వీధి కుక్కల నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. అనంతరం స్థానిక పాత మున్సిపల్ ఆఫీస్ హెడ్ వాటర్ వర్క్స్ కార్యాలయం లోని స్టోర్ లోని విద్యుత్ విధి దీపాలను కమిషనర్ పరిశీలించారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో విద్యుత్ స్తంభాలకు వీధి దీపాలను అమర్చి వాటి నిర్వహణను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ. రహంతు జానీ, హౌసింగ్,ప్లానింగ్,వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

అడహాక్ కమిటీ ఏర్పాటు

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి కోవూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ బుధవారం సమా వేశమై కోవూరు సబ్ ట్రెజరీ పరిధిలో అడహాక్ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌సిపిఎ అధ్యక్షుడు ఎస్‌ఎం గౌస్ మాట్లాడుతూ కోవూరు తాలూకా పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం ఈ సంఘం కృషి చేస్తుందన్నారు. అనంతరం నూతనంగా ఏర్పడిన అడహాక్ కమిటీ కోవూరు సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఎన్‌జిఒ కిరణ్‌కుమార్‌ను కలిసి క్యాలెండర్లు, పర్సులు, పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. చంద్రమౌళి, సహాధ్యక్షుడు పి. ప్రతాప్, ప్రధాన కార్యదర్శి యు. రామకృష్ణయ్య, కోశాధికారి మడపర్తి అంకయ్యలు పాల్గొన్నారు.

తహశీల్దార్, విఆర్‌ఒలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు :గిరిజన యానాది కులస్తుడు యాటగిరి శివయ్య ఆత్మహత్య ప్రయత్నానికి కారణమైన సైదాపురం ఎమ్మార్వో తో పాటు కమ్మవారి పల్లికి చెందిన వీఆర్వో ను వెంటనే సస్పెండ్ చేయాలని యానా దుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరు పెంచలయ్య డిమాండ్ చేశారు.నగరంలోని జిల్లా ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్లో చికిత్స పొందుతున్న గిరిజనుడు యాటగిరి శివయ్యను యానాదుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పలువురు నేతలు పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సైదాపురం మండలం కమ్మవారిపల్లికి చెందిన యాటగిరి శివయ్య కుటుంబ సభ్యులు గత 16 సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటూ నిమ్మ చెట్లు సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నారన్నారు.

మైనింగ్ అధికారులతో కుమ్మక్కై స్థానిక తహసిల్దారు వీఆర్వోలు గ్రామంలో సాగుచేసుకుంటున్న పలువురిని వదిలేసి కేవలం గిరిజన కుటుంబాన్ని రెవెన్యూ అధికారులు ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. యాటగిరి శివయ్య తల్లి రమణమ్మ మాట్లాడుతూ తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యానాదుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మానికల మురళి, మహిళా అధ్యక్షురాలు చెంభేటి ఉష నాయకులు తిరువీధి సతీష్ చంద్ర, నాగమణి పొట్టేళ్ల నాగరాజు, శేషయ్య నేతలు తదితరులు పాల్గొన్నారు

వస్త్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు:నగర పాలక సంస్థ పరిధిలోని పాత మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసి ఉన్న నిరాశ్రయుల శిబిరాన్ని పూర్తి స్థాయిలో పునరుద్ధరించి, రాష్ట్రంలోనే ఆదర్శ కేంద్రంగా తీర్చిదిద్దాలని కమిషనర్ సూర్య తేజ అధికారులను ఆదేశించారు. కమిషనర్ బుధవారం స్థానిక పాత మున్సిపల్ ఆఫీస్ కార్యాలయంలోని నిరాశ్రయుల శిబిరాన్ని సందర్శించి శిబిరంలో ఉన్న వారందరికీ సబ్బు, నూనె, ఇతర కాస్మోటిక్స్, దుప్పట్లు, నూతన వస్త్రాలు, ఇతర నిత్యావసర వస్తువులు అందించారు. అలాగే ప్రతి నెలా క్రమం తప్పకుండా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జాతీయ పట్టణ జీవనోపాధుల పథకం ఏ.ఆర్.డి.పి.డి నిర్వహణ లోని నిరాశ్రయుల ఆశ్రయ కేంద్రము, నెల్లూరు నగరపాలక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ప్రతిరోజు 40 మంది నిరాశ్రయులకు అన్న క్యాంటీన్ల ద్వారా ఆహారాన్ని మూడు పూటలా అందిస్తున్నామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమాల్లో నిర్వాహకులు దాసరి సుందరం, మదన్ మిశ్రా, నగరపాలక సంస్థ యం.హెచ్.ఓ. డాక్టర్. చాణక్య , ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ.లు రహంతు జాని, శ్రీనివాసరావు, డి.ఈ.ఈ. రఘురాం, సిబ్బంది పాల్గొన్నారు

నిరుపేదలపై పక్షపాతమా..!

- సచివాలయం ఎదుట బలిజేపల్లి నిరసన

ప్రజాశక్తి-జలదంకి

ఇళ్ల నిర్మాణం కోసం నిరుపేదలు తమ అర్జీలను నమోదు చేసుకునేందుకు గ్రామ సచివాలయానికి వస్తే వెనక్కు పంపేస్తున్నారంటూ సిపిఐ నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం బాధ్యులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండలంలోని చామదల అరుంధతీయ వాడ వాసులు, సచివాలయ సిబ్బంది తీరుపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత కొద్ది రోజులుగా సచివాలయంలో ఇళ్ల స్థలాల, పక్క గృహాలు మంజూరు కోసం సచివాలయం చుట్టూ తిరుగుతూ ఉన్న కూడా పట్టించుకోవడం లేదనే తనదృష్టికి తీసుకొచ్చారన్నారు. బుధవారం అరుంధ తీయవాడ వాసులతో కలిసి బలిజేపల్లి చామదుల సచివాలయం వద్దకు వెళ్లగా..

బాధితులతో నిరసన చేపడుతున్న వెంకటేశ్వర్లు

అక్కడ ఒకరిద్దరూ సిబ్బంది మాత్రమే ఉండడంతో అవాక్కయ్యామని తెలిపారు. అర్జీలను నమోదు చేసి రసీదులను ఇవ్వాలని సచివాలయం సిబ్బందిని కోరగా.. వారు ససేమేరా ఒప్పుకోలేదని తెలిపారు. ఈ విషయాన్ని ఎంపిడిఒ ఎం.బ్రహ్మయ్య దృష్టికి తీసుకుపోగా.. ప్రతి అర్జీని నమోదు చేసుకుంటామని రసీదులను కూడా ఇస్తామని బలిజేపల్లికి హామీనిచ్చారు. మళ్లీ మధ్యాహ్నం నుంచి రావాలని అర్జీదారులకు అధికారులు చెప్పారన్నారు. మధ్యాహ్నం నుంచి అర్జీదారులకు సమాధానం కూడా చెప్పక పోవడంతో సిబ్బంది తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ సచివాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టామని తెలి పారు. ఈ సందర్భంగా బలిజేపల్లి మాట్లా డుతూ అర్హులైన ప్రతిఒక్కరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెబుతుంటే చామదల గ్రామంలో పరిస్థితి వేరుగా ఉందని అధికారులు తీరుపై మండిపడ్డారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి నిరుపేదలకు న్యాయం జరిగేలా చూడాలని లేకుంటే నిరసన కార్యక్రమం గురువారం కూడా చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

మాట్లాడుతున్న ఎంఇఒ -2 తోట శ్రీనివాసులు

నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యం

ప్రజాశక్తి-ఉదయగిరి

నాణ్యమైన విద్యను అందించాలని ఉద్దేశంతో ప్రధానంగా మోడల్ ప్రైమరీ స్కూల్ లక్ష్యమని ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు తెలిపారు. బుధవారం ఆయన స్థానిక కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష నిర్వహించి ఆయన మాట్లాడుతూ మంగళవారం జరిగిన జిల్లా కలెక్టర్ సమావేశంలో విద్యాశాఖలో రూపాంతరం చెందుతున్న పలు మార్పులపై సమీక్షించారన్నారు. మండలంలో 7 ఫౌండేషన్ స్కూల్స్, 35 బేసిక్ ప్రైమరీ స్కూల్స్, 6 యుపి స్కూల్స్, 9 హైస్కూల్లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ లక్షల చెరవే ధ్యేయంగా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో సిఆర్‌పిలు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం నాయకులు

సిపిఎం నాయకుల ప్రచారం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలోని, మున్సిపల్ బస్టాండ్ శాఖ కార్యదర్శి ఎస్దాని ఆధ్వర్యంలో నెల్లూరులో ఫిబ్రవరి 1, 2, 3 తేదీలలో జరగనున్న సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. అంతేకాకుండా వాల్ పోస్టర్లను పలు ప్రాంతాలలో గోడలకు అతికించారు.

పరిపాలనాధికారిని సన్మానిస్తున్న దృశ్యం

శ్రీనివాసులకు సన్మానం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పరిపాలనాధికారిగా విధులు నిర్వర్తిస్తున్న కె.శ్రీనివాసులు విశిష్ట సేవలకు గానూ 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ చేతుల మీదగా అవార్డు అందుకున్న సందర్భంగా బుధవారం మండల పరిషత్ అధ్యక్షులు కేత వేణుగోపాల్ రెడ్డి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.ఐజాక్ ప్రవీణ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా సిఇఒ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల అభివృద్ధి కార్యాలయంలో బుధ వారం జిల్లా పరిషత్ సిఇఒ విద్యారమా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె కార్యాలయంలోని

రికార్డులను పరిశీలిస్తున్న జెడ్‌పి సిఇఒ విద్యారమా

పలురికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్ శాఖలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఎంపిడిఒ కార్యాలయం మరమ్మతులకు ప్రతిపాదనలు త్వరగా పంపించాలని ఎంపిడిఒ అప్పాజీకి సూచించారు. ముందుగా సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న షేక్.ఖాజా నవాజుకు జెడ్‌పి సిఇఒ విద్యారామ ప్రశంసాపత్రం అందించి విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించినందుకు గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని అవార్డును ప్రదానం చేశారన్నారు. కార్యాలయంలో ఎఒ సిహెచ్ పద్మ, జూనియర్ అసిస్టెంట్ సమద్, ఎండి ఆపరేటర్ ఇమ్రాన్, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించుకుందాం..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

గ్రామాల్లో సమస్యలు ఏదైనా ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే మండలస్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలు పరిష్కరించు కుందామని ఎంపిపి కేత వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ అజెండాను చదివి వినిపించారు. అనం తరం ఈ సమావేశంలో అన్నిశాఖల అధికారులు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రైతుల పండించిన పంటలకు కొనుగోలు చేసేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ అధికారికి సూచించారు. అలాగే సీజన్‌వ్యాధులు ప్రబలించేందుకు అవకాశం ఉండడంతో అందుకోసం గ్రామాలలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు దృష్టి సారించాలని సూచించారు. గ్రామాలలో ఏ సమస్య ఉన్న అర్జీ రూపంలో తమ దృష్టికి తీసుకువస్తే, మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. అంగన్‌వాడీ సెంటర్లకు

మాట్లాడుతున్న ఎంపిపి కేత వేణుగోపాల్‌రెడ్డి

మరుగుదొడ్లు పెండింగ్లో ఉన్నాయని వాటిని పరిష్కరి స్తామని తెలియజేశారు. ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ మాట్లాడుతూ ఈ సమావేశంలో సర్పంచులు, ఎంపిటిసిలు హాజరయ్యారు. వీరందరూ సమన్వయంతో సమస్యల పరిష్కరించే విధంగా ముందుకు సాగాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశాలు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు పంచాయతీ కమిషనర్ ఫిబ్రవరి 14వ తేదీ లోపల అన్ని ఎస్‌డబ్ల్యూపిసి కేంద్రాలు రన్నింగ్‌లోకి రావాలని తెలిపినట్లు సూచించారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారులున్నారు.

పాఠశాల ఎదుట ఆందోళన నిర్వహిస్తున్న దృశ్యం

పాఠశాల విలీనంపై ఆందోళన

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని చుంచులూరు ఎస్‌సి కాలనీలోని ప్రాథమిక పాఠశాల విలీనంపై విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చేశారు. ప్రాథమిక పాఠశాలలో3, 4, 5వ తరగతులలో 42మంది విద్యార్థులు ఉండగా వారిని మెయిన్ పాఠశాలలో విలీనం చేయాలని ప్రభుత్వం ప్రయత్నించగా, విద్యార్థుల తల్లిదండ్రులు తమ కాలనీలోనే ఉండాలని గత రెండు రోజులుగా నిరసనలు చేస్తున్నారు. గత ప్రభుత్వం సరైన ప్రణాళికలు లేకుండా పాఠశాలల విలీన ప్రక్రియ చేపట్టిందన్నారు. ఎస్‌సి కాలనీ నుండి విద్యార్థులు సుమారు అర కిలోమీటర్ దూరం నడచి వెళ్లాల్సి వస్తుందని, మధ్యలో బొగ్గేరు వర్షాకాలం ఉధృతంగా ప్రవహిస్తుందన్నారు. చిన్నపిల్లలను పంపలేమని పాఠశాలను తరలించొద్దని స్కూల్ కమిటీ చైర్మన్ బోటిక ప్రసాద్, తల్లిదండ్రులు కోరారు. పాఠశాలలోకి ఉపాధ్యాయులను రానివ్వకుండా, విద్యార్థులు పాఠశాలకు వెళ్లకుండా అడ్డుకున్నారు. తమ పాఠశాల తమకే కావాలంటూ మంగళవారం ఎంఇఒ-2కు, బుధవారం ఆత్మకూరు ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు ఇన్‌ఛార్జ్ తహాశీల్దార్ అనిల్‌కుమార్ యాదవ్ కాలనీలోని పాఠశాలను పరిశీలించి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. పాఠశాల విలీనంపై జిల్లా అధికారులతో చర్చించి నిలుపుదల చేసేందుకు కృషి చేస్తామన్నారు.

ఆర్థికసాయం అందించాలని వేడుకోలు

- లివర్ వ్యాధితో కుమారుడు - దిక్కుతోచని స్థితిలో తల్లిదండ్రులు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

ముద్దులు మూట కట్టుకుంటూ పుట్టిన ఇద్దరు కుమారులను చూసి ఆ దంపతులు మురిసిపోయారు. కొన్ని సంవత్సరాలు గడిచేసరికి ఇద్దరికీ ఒకే రకమైన వ్యాధి పెద్ద కుమారుడు నాలుగు సంవత్సరాల క్రితం సరైన వైద్యం అందక మృతి, రెండో కుమారుడు అదే వ్యాధితో బాధపడుతున్న వైనం. వైద్యానికి రూ.30లక్షల మేర ఖర్చు అవుతుందని వైద్యులు తెలపడంతో ఆ పేద తల్లిదండ్రులు దీనస్థితి ప్రతిఒక్కరి హృదయాలను కదిలించక మానదు. వివరాల్లోకి వెళితే.. నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం నరసాపురం అరుంధతీయవాడకు చెందిన ఈదూరు మధు -మీనాక్షి దంపతులకు నితీష్, వర్షిత్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. కూలి పనులు చేసుకుంటూ ఉన్న దాంట్లో ఇద్దరి కుమారులను అల్లారుముద్దుగా పెంచుకున్నారు. పెద్ద కుమారుడు నితీష్ ఏడేళ్ల వయసులో అనారోగ్యం పాలవగా వైద్యం కోసం నెల్లూరుకు తీసుకెళ్లారు. కరోనా సమయం కావడంతో సరైన వైద్యం అందక పెద్ద కుమారుడు మృతి చెందాడు. ఆ బాధ నుంచి తల్లిదండ్రులు తేరుకునేలోపే మళ్లీ కాలం ఆ దంపతులపై కన్నెర్రచేసింది. అదే వ్యాధి మళ్లీ చిన్న కుమారుడి వర్షిత్‌కు వచ్చింది. వైద్యానికి అనేక

కుమారుడితో తల్లిదండ్రులు

ఆస్పత్రులను, అనేకమంది వైద్యులను సంప్రదించగా బాలుడికి లివర్ సంబంధించిన వ్యాధి ఉందని, ఆపరేషన్ నిమిత్తం సుమారు రూ.30 లక్షల మేర ఖర్చవుతుందని తెలపడంతో ఒకసారిగా ఆ పేద తల్లిదండ్రుల గుండెలు పగిలాయి. రోజువారి కూలికి వెళ్తే కానీ ఇంట్లో గడవని పరిస్థితిలో ఆ తల్లిదండ్రుల బాధ వర్ణణాతీతం. అసలే ఒక కుమారుడిని కోల్పోయి తీవ్ర ఆవేదనలో ఉన్న ఆ తల్లిదండ్రులు మరో కుమారుడికి ఇలా జరగడంతో దిక్కుతోచని స్థితిలో దాతల కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. సాయం చేయాల్సిన వారు 766001 1897 నంబర్‌కు సంప్రదించాలని వేడుకుంటున్నారు.

ఆసరాగా.. గుడి హరికుమార్ రెడ్డి

విషయం తెలుసుకున్న గుడి హరికుమార్ రెడ్డి పి.పి.ఆర్. ట్రస్ట్ ద్వారా వర్షిత్ వైద్యానికి రూ.10లక్షలు ఆర్థికసాయం అందించడమే కాకుండా డొనేషన్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నారు. సాయం చేయాల్సిన వారు పైనెంబర్‌కు సంప్రదించాలని బాధితులు కోరుతున్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు

విద్యార్థులకు సత్కారం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

తమ పాఠశాలలో విద్యనభ్యసిస్తూ వివిధ పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రగతి ఇంగ్లీషు మీడియం పాఠశాల యాజమాన్యం బుధవారం సత్కరించింది. బిఎస్‌ఆర్ జూనియర్ కళాశాలలో జరిగిన ఎంఎంటిఎస్‌ఇ పరీక్షల్లో నియోజకవర్గ స్థాయిలో ద్వితీయ స్థానాన్ని పాఠశాలకు చెందిన కె.ప్రవీణ్ సాధించి సిఐ జి.గంగాధర్ చేతుల మీదుగా నగదు ప్రోత్సాహం, క్యాష్, మెమెంటో, మోడల్ అందుకోవడంతో అతనిని అభినందించారు. 25న గుంటూరులో జిల్లాస్థాయిలో జరిగిన స్పెల్ బీ కాంపిటేషన్‌లో ప్రగతి ఇంగ్లీష్ మీడియం విద్యార్థి షేక్ జువేరియా తృతీయస్థానాన్ని సాధించి మెమెంటో, అవార్డు అందుకున్నారు. ఇది అద్వైత స్కిల్ హబ్ 95మందికి నిర్వహించిన టెస్టులో అత్యంత ప్రతిభ కనబరిచారని తెలిపారు. దాంతో విద్యార్థులను అభినందిస్తూ పాఠశాలలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కరెస్పాండెంట్ రామమోహన్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో ద్వితీయస్థానాన్ని సాధించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. అలాగే ఫిబ్రవరి 4వ తేదీ జరిగే జిల్లాస్థాయిలో కూడా ర్యాంక్ సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. డైరెక్టర్ అమరావతి విద్యార్థులను, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

కరవళ్ల ట్రస్ట్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్ : కరవళ్ళ ట్రస్ట్‌సేవలు అభినందనీయమని సిఐ జి.గంగాధర్ అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని వెంకయ్య స్వామి ఆలయం ప్రాంగణంలో కరవళ్ళ వరదారెడ్డి ట్రస్ట్ తరపున కరవళ్ళ రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో 30మంది వృద్ధులు వికలాంగులకు రూ.100 చొప్పున ఏడాదికి రూ.1200, 90మంది పేదలకు దుప్పట్లు, 15 మంది విద్యార్థులకు పాఠశాలల్లో హాజరు ఉత్తమ మార్కులు సాధించడంతో రూ.1000 చొప్పున ప్రోత్సాహక నగదు బహుమతులు, రెజ్లింగ్‌లో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన అంధ్ర అర్చన అనే విద్యార్థినికి రూ.10వేల నగదును సిఐ గంగాధర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సోమవరపు యానాదిరెడ్డి, వెంచురత్నం, దేవూరు. కె.కృష్ణయ్య నాయుడు, ఉపాధ్యాయులు, కె.హరికృష్ణ, రామాంజనేయులు, తదితరులున్నారు.

ముగిసిన సాంస్కృతిక సంభ్రంభం

ప్రజానాట్య మండలి సింహపురి సాంస్కృతికోత్సవాల పేరుతో మూడు రోజులు నిర్వహించిన సంబరాలు బుధవారం రాత్రి ముగిశాయి. సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల సందర్భంగా నిర్వహించిన ఈ ఉత్సవాలు నగర ప్రజలను విశేషంగా ఆకర్షించాయి. పాటలు, నాట్యం, డప్పులదళం, కోలాట విన్యాసాలు శాస్త్రీయ సంగీతం భరతనాట్యంతో పాటు అనేక సందేశాత్మక నాటకాలు నగరవాసులను సంబరపరిచాయి. కళ కాసుల కోసం కాదు.. ప్రజల కోసం.. అనే నినాదంతో జరిగిన ఈ ఉత్సవాలు సిపిఎం ప్రజా సంఘాలు అభ్యుదయ వాదులు కళాకారుల్లో నూతన ఉత్తేజం ఉత్సాహం నింపాయి.

సాంస్కృతికోత్సవాల్లో కోలాటం చేస్తున్న సిపిఎం నాయకులు, మహిళా కళాకారులు

చిన్నారి కోలాటం దృశ్యం

భరతనాట్యం చేస్తున్న చిన్నారి

సాయుధ పోరాటంపై వీరతెలంగాణా కళాకారుల నాటిక ప్రదర్శన

శాస్త్రీయ నృత్యంతో అలరించిన చిన్నారి

కళాకారుడు కరిముల్లా అభినయం

ఆత్మకూరు కళాకారుల ఏకలవ్య నాటక ప్రదర్శన

వెంకటాచలం మండలం జోసఫ్‌పేట కళాకారుల నృత్యం

సాంస్కృతికోత్సవాల్లో పాటకు పాదం కలిపిన వెంకన్న

జోసఫ్‌పేట కళాకారుల కోలాట దృశ్యం

తిరుపతి కళాకారులు 'బడిగంటలు' నాటిక ప్రదర్శన

ఆత్మకూరు కళాకారుల విప్లవ గీతాల ఆలాపన

ప్రదర్శనలను తిలకిస్తున్న వెంకన్న, మోహన్‌రావు, గురునాథం

కళాకారులకు బహుమతి ప్రదానం చేస్తున్న సిపిఎం నేత మాదాల వెంకటేశ్వర్లు

నటరాజ్ కళాక్షేత్రం కళాకారుల శాస్త్రీయనృత్యం

గోరేటి వెంకన్నతో వీరతెలంగాణా కళాకారులు

ముగింపు ఉత్సవాలకు భారీగా హాజరైన జనం

ప్రభుత్వ భూములపై బకాసురుల కన్ను

- నకిలీలు పట్టలతో హల్‌చల్
- హైవే నిర్మాణంతో యథేచ్ఛగా పనులు

ప్రజాశక్తి-ఉదయగిరి

ప్రభుత్వ భూములపై భూ బకాసురుల కన్ను పడింది. నకిలీ పట్టాలతో హల్‌చల్ చేస్తూ యథేచ్ఛగా ఆక్రమణలు చేశారు. మండల పరిధిలోని కొండాయపాలెం మజారాలో వేలాది ఎకరాలు ప్రభుత్వ భూములు ఉన్నాయి. వీటిలో వందల ఎకరాల భూములను స్థానికులు, స్థానికేతరులు పేర్లతో బినామీ పట్టాలు సష్టించి నకిలీ పట్టాలతో పాస్ పుస్తకాలతో నకిలీలు హల్‌చల్ చేస్తున్నారు. గత సంవత్సరం జులై 12న ఓ దినపత్రికలో వచ్చిన కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించి ఆక్రమణదారులు చేపడుతున్న పనులను ఆపారు. కానీ ఇప్పుడు యథేచ్ఛగా భూ ఆక్రమణదారులు రాత్రి పగలు తేడా లేకుండా ప్రభుత్వ భూములు చదును చేయడం ముళ్ల కంచెలు ఏర్పాటు చేయడం జామాయిల్ మొక్కలను సైతం నాటడంపై ప్రజాసంఘాల నాయకులు స్థానికులు పలువిమర్శలు గుప్పుమనిపిస్తున్నారు. గత కొంతకాలంగా భూ అక్రమదారులు బయటకు రాకపోగా హైవే నిర్మాణ పనులు

ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమి

చేపట్టడంతో ప్రభుత్వ భూములకు రెక్కలు రావడంతో ఒక్కసారిగా వారు ప్రభుత్వ భూమి ఎక్కడ కనపడిన వెంటనే పాగా వేస్తూ చదును చేస్తూ నకిలీ డాక్యుమెంట్లతో స్థానిక రైతులను భయభ్రాంతులకు గురిచేస్తూ దౌర్జన్యంగా పనులు చేపట్టడంపై అధికారులు మౌనం వహించడం విడ్డూరంగా ఉందంటూ పలు వురు పెదవి విరుస్తున్నారు. ఇప్పటికే వందల ఎకరాల అమ్మకాలు జరిగి చదునుచేస్తుండడం పై రెవెన్యూ అధికారులు మౌనంపై చర్చనీయాంశంగా మారాయి. ఒక్క ఎకరం రూ.25 లక్షలు చొప్పున చేతులు మారుతున్నా యన్న చర్చలు జోరుగా సాగుతున్నాయి. సర్వే నెంబర్‌లు 635/1, 2,3,4,7, 956 /1,2, 957 /1,2,3, 958/1,2,3, 961/1,965/3, 970/1, 971 /1,2,3, 1039/3,1054 /1, 1069తో పాటు అనేక సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూములను బినామీ పట్టాలు సృష్టించి అమ్మకాలు జరిపారు. ఇవేకాక వందల ఎకరాల ప్రభుత్వ భూములకు బినామీ పట్టాలు సృష్టించినట్లు సమాచారం కొనుగోలు చేసిన వ్యక్తులు కొందరు రిజిస్ట్రేషన్ చేయించుకున్నాట్లు విశ్వాసనియ సమాచారం. నెల్లూరు జిల్లాను కేంద్రంగా చేసుకొని కొండాయపాలెం మజారా ప్రభుత్వ భూములకు సంబంధించి గత కొన్నేండ్ల క్రితం నెల్లూరులో రిజిస్ట్రేషన్ జరిగినట్లు సమాచారం. నాయకులు, ఉద్యోగులు, వ్యాపారులు లక్షలాది రూపాయలతో కొనుగోలు చేసిన భూముల చుట్టూ ముళ్ళకంచె ఏర్పాటు ప్రయత్నాలు సాగిస్తూ ఆ భూముల్లో పనులు నిరాటకంగా కొనసాగుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి కొండాయపాలెం మజారా భూములపై సమగ్ర విచారణ జరిపితే నకిలీ పట్టాల ఫోర్జరీ రెవెన్యూ రికార్డులపై చర్యలు చేపట్టడంతోనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ప్రజా సంఘాలు లబ్ధిదారులు పలువురు కోరుతున్నారు.

విచారణ చేపడుతున్న పోలీసులు

9వ తరగతి విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలం జగదేవిపేట ఆదెమ్మ సత్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థినీ అనంచోతి దుర్గ మంగళవారం తన ఇంట్లోని బాత్రూములో చున్నీతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ నాగార్జున రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. ఆదెమ్మసత్రం సత్రంలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి దుర్గ ఉరి వేసుకుని చనిపోయిందని మృతురాలి తల్లి లావణ్య తెలపడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, మృతదేహాన్ని పంచనామా నిమిత్తం జిల్లా ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. విద్యార్థి మృతిపై పాఠశాలలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి. అయితే పూర్తి వివరాలు పోలీసు విచారణలో తేలాల్సి ఉందన్నారు.

కేన్సర్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం ఒంగోలు పంచాయతీ ఆఫీస్ పక్కన ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా మందిర ఆవరణలో బుధవారం బచ్చు అమర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కృష్ణకుమార్, స్థానిక డాక్టర్ల ఆధ్వర్యంలో ఉచిత కేన్సర్ నిర్ధారణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలుకు చెందిన హెచ్‌సిజిఎంఎన్‌ఆర్ ప్రముఖ కేన్సర్ హాస్పిటల్ వైద్యులు ప్రజలకు కేన్సర్‌పై అవగాహన కల్పించి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. కేన్సర్‌ను తొలిదశలోనే గుర్తిస్తే 95శాతం జీవితకాలం ఉండగలరని, డాక్టర్ ఆళ్ల దీప్తి అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ కేన్సర్‌ను నిర్ధారించే రూ.3వేలు పరీక్షలను ఉచితంగా నిర్వహించామని తెలిపారు. పేషెంట్స్ 120మంది రోగులను పరీక్షించగా వీరిలో క్యాన్సర్ నిర్ధారణ కోసం 16 మంది, టెస్టింగ్‌లకు 20మందికి అవసరమని నిర్ధారించారు. కార్యక్రమంలో డాక్టర్లు ఆనందసాగర్, కొర్ర చంద్రశేఖర్, వాసు బాబు, రఫీ, అమర బచ్చు చారిటబుల్ ట్రస్ట్ సభ్యురాలు వెంకన్న, తోటపల్లి సాగర్, శ్రీనివాసులు, మధు, ఐశ్వర్య, బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, సత్యనారాయణ, ల్యాబ్ టెక్నీషియన్ పులిందల సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలంలోని దేపూరులో బుధవారం పశు ఆరోగ్య శిబిరంను సర్పంచ్ రావిళ్ళ వెంకటేశ్వర్లు మండల నాయకుడు తూమాటి తిరుపతి నాయుడు ప్రారంభించారు. ఆత్మకూరు ప్రాంతీయ వైద్యశాల ఎడి జయచంద్ర, సిబ్బందితో కలిసి గొర్రెలు, మేకలు, గేదెల నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. గర్భకోశ వ్యాధి పశువులను పరీక్షించి చికిత్సలు చేశారు. ప్రభుత్వ పథ కాలు గోకుళంలు, బహువార్షిక పశుగ్రాసాల పెంపకంపై సామూహిక వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం గురించి రైతులకు అవగాహన కల్పించారు.

సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో వెనుకబడిన తరగతుల బిసి సంక్షేమ శాఖ ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వారికి జీవనోపాధి కల్పించేందుకు సబ్సిడీ రుణాలకు అందిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ బుధవారం ప్రకటనలో తెలిపారు. 30వ తేదీ నుండి ఫిబ్రవరి 7వ తేది వరకు ఎపిఒబిఎంఎంఎస్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుదారుడు కుల ధృవీకరణ పత్రం, పుట్టిన తేదీ సర్టిఫికెట్, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పాస్‌పోర్టు సైజ్‌ఫొటో, బ్యాంక్ పాసు పుస్తకం, సెల్‌ఫోన్ నెంబరుతో ఆన్‌లైన్‌లో కానీ, సచివాలయంలో కానీ దరఖాస్తు చేసుకోవాలన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఐ సైదులు

బాలిక వికాసంపై అవగాహన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండల పరిధిలోని గండువారిపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం కిశోర బాలిక వికాసంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్ఐ సైదులు అధ్యక్షతన ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు జి.కస్తూరి, పి.విజయలక్ష్మి తదితరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ సదుస్సులో ఎస్ఐ మాట్లాడారు. బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలని, బాలికలకు ఎట్టి పరిస్థితుల్లో వివాహాలు చేయకూడదని, అలా ఎవరైనా చేసినట్లు సమాచారం ఇస్తే కేసులు పెడతామన్నారు. మేజర్ అయిన వారికి మాత్రమే వివాహాలు నిర్ణయించాలని తెలియజేశారు. అనంతరం సూపర్‌వైజర్లు మాట్లాడుతూ ఆ గ్రామంలోని కిశోర బాలికల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి, బాల్య వివాహాలు, విద్యా, ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామంలోని కిశోర బాలికల తల్లిదండ్రులు, జిల్లా ఐసిడిఎస్ అధికారులు సిహెచ్ సమత పావని, అంగన్‌వాడీవర్కర్ జి.ఇందిరాదేవి, అంగన్‌వాడీ సిబ్బంది, టిడిపి నాయకులు, వైసిపి నాయకులు, ఎఎస్ఐ భాస్కర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పలుచోట్ల 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిధిలోని నేలటూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామసభ పెట్టి ప్రస్తుతం పండిస్తున్న వరి, మొక్కజొన్న పంటల యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించామన్నారు. మొక్కజొన్న పంటలలో ఎరువులు, నీటి, కలుపు సస్యరక్షణ యాజమాన్యం పద్ధతులను వివరించారు. అనంతరం మొక్కజొన్న, వరి పంటలను క్షేత్రస్థాయిలో పరీక్షించి కత్తెర పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ పిచికారి చేసుకోవాలని సూచించారు. కత్తెర పురుగును రైతులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. కార్యక్రమంలో నాబార్డ్ డిఎం ఎన్‌జిఒస్ ఆర్గనైజర్ నాగలక్ష్మి, ఎఫ్‌పిఒసిఒ సురేష్, ఎఇఒ వినోద్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట :

మండల పరిధిలోని హసనాపురం, అనమసముద్రంపేట గ్రామాల్లో వ్యవసాయ అధికారిణి టి.రజిని ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యక్రమంలో వరి, సెనగ పైర్లలో ఎరువుల యాజమాన్యం, సమగ్ర సస్య రక్షణ చర్యలు వివరించారు. సెనగలో ట్రైకోడెర్మా, పొడి, విత్తన శుద్ధి లేదా భూమిలో చల్లడం, వలన వేరుకులను నివారించవచ్చన్నారు. పొలం చుట్టూ ఆవాలు, 0 మొక్కజొన్న పేయడం వల్ల పురుగుల ఉధృతిని గమనించి సస్యరక్షణ సులభంగా ఉంటుందని, వరిలో ఎలుకల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఎడిఎ వి.దేవసేనమ్మ, ఎఇఒ చిరంజీవి, విఎఎ తులసి, చేతులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌లో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పురపాలక పరిధిలోని మున్సిపల్ బస్టాండ్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. అన్న క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న వారిని భోజన పదార్థాలు ఎలా ఉన్నాయని అడిగి, క్యాంటీన్‌లోనే కమిషనర్ కూడా భోజనం చేశారు. భోజనం చేస్తున్న వారిని అడగ్గా వారు భోజనం బాగుందని ప్రభుత్వం ఇంత తక్కువకు భోజనం అందించడం సంతోషకరమని కమిషనర్‌కు తెలియజేశారు.

శిథిలావస్థలో నగర్‌ఖాన్

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండల పరిధిలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన దర్గాకు సంబంధించిన, నగర్‌ఖాన్ శిథిలావస్థకు చేరిందని సిపిఎం మండల కార్యదర్శి మొగల్ నిస్సార్ అహ్మద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన దర్గాకు సంబంధించిన, నగర కాన పూర్తిగా శిథిలావస్థకు చేరిందని, కానీ ప్రదేశంలో కొత్తగా నిర్మించాలని, చెత్తాచెదారంతో, అదిపాడు పడిపోయి చూస్తుంటే చాలా బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఆ నగర కానపైన వాయిద్యాలతో, ఉదయాన్నే గ్రామంలోని ప్రజలందరినీ, నిద్ర లేపే వారిని, తర్వాత దర్గాను సందర్శించి ప్రజలందరూ వారి వారి పనులకు వెళ్లేవారిని, పనికి వెళ్లిన తర్వాత ఆ వాయిద్యాల సౌండ్‌తో కాలాన్ని కూడా తెలుసుకునే వారిని, ఆ దిశగా మళ్లీ ఆ ప్రదేశానికి పూర్వవైభవం తేవాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు గయాజ్, సిపిఎం నాయకులు సలాం, ఇలియాజ్, మాజీ సిపిఎం కార్యదర్శి సయ్యద్ అస్లాం పాల్గొన్నారు.

ఇరుగ్రూపుల మధ్య ఘర్షణ

ప్రజాశక్తి-జలదంకి

మండలంలోని చిన్నక్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ చెరువు కట్టమీద తూముల వద్ద మత్స్యకారుల ఇరువర్గాల మధ్య బుధవారం ఘర్షణ చోటుచేసుకుంది. వివరాల మేరకు.. గత పాలకవర్గం జనవరి 6వ తేదీకి టైం అయిపోయింది. పర్సనల్ ఇన్‌ఛార్జ్ పిఐసిని నియమించారు. పిఐసి, కలెక్టర్‌కి, జెడి సంయుక్త సంచాలకులు జాయింట్ డైరెక్టర్ ఎస్‌పి వారికి ఎన్నికలు జరపాలని ఆదేశించారు. వెంటనే కావలి ఎఫ్‌డిఒ ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌కు చెరువులపై దండోరా వేయించారు. అయినప్పటికీ సంఘంలో సభ్యులు కొంతమంది అధికారులు ఇచ్చినటువంటి నోటీసును దిక్కరించి చెరువులోనే తూముల వద్ద కావలి కాలువ నీటి పారుదల వద్ద కర్రలు నాటి వలలు వేశారు. చాప పిల్లలు చెరువులో పోసి వాటిని పెంచి అమ్ముకోవడానికి సిద్ధపడి ఉన్నారు. మీరు చేస్తున్న కార్యక్రమాలపై ఉన్నతాధికారులకు

మాట్లాడుతున్న సిఐ, ఎస్ఐ

కలెక్టర్, జెడి ఫిషరీష్, పిఐసి వారులకు ఫిర్యాదు చేసామని, ఏ అధికారి కూడా దానిపై స్పందించలేదు. ఈ మత్స్యకార సహకార సంఘం చిన్నక్రాక – అన్నవరం ఎస్‌సిలకు మాల, మాదిగ, యానాదులకు సంబంధించింది. వీరిలో కొందరి వల్ల పేదలమైన మాకు జీవనభృతి లేకుండా చేస్తున్నారు. మేము అనేకసార్లు ఇది అన్యాయమని అడిగిన వారు కొందరు సంఘంలోని సభ్యులు అయినప్పటికీ మీరు ఎవరికీ చెప్పుకుంటారో చెప్పుకోండి అని సంఘంలో సభ్యులు కొందరు పోలీసులు ద్వారా మమ్మల్ని చెరువులోకి దిగనీయకుండా అటకాయిస్తున్నారు. దానిపై బుధవారం సంఘం సభ్యులు అందరూ చెరువు దగ్గరకు వెళ్లగా ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనగా ఇంతలో కలిగిరి సిఐ వెంకటనారాయణ, ఎస్ఐ లతీఫున్నీసా, ఎఎస్ఐ హరిబాబు పోలీస్ సిబ్బంది వారు వచ్చి ఇరు వర్గాల వారిని అదుపు చేశారు. దాంతో తాత్కాలికంగా సర్దుమణిగింది. తరువాత ఈ వర్గాల మధ్య మళ్లీ నిరంతరం ఘర్షణ వాతావరణం వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఇంతటితో ఆగదు. ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకొని ఎన్నికలు జరిపి ఎన్నికైన పాలకవర్గాన్ని నియమించాలని సంఘ సభ్యులందరూ కోరుతున్నారు.

మాట్లాడుతున్న మోర్ల సుప్రజ

మహిళాభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం

మహిళల అభివృద్ధికి మెప్మా వారు అందిస్తున్న సేవలు అభినందనీయ మనీ మోర్ల సుప్రజా అన్నారు. పట్టణంలోని బెజవాడ గోపాల్ రెడ్డి పార్కులో బుధవారం మెప్మా మార్కెట్ కొనుగోలు కేంద్రం ప్రారంభిం చగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పొదుపు మహిళలు తయారుచేసే వస్తువులను కొని వారిని ప్రోత్సహిం చాలన్నారు. మహిళలు వ్యాపార రంగంలో రాణించాలని అతి తక్కువ వడ్డీకి ప్రభుత్వం వారు అందిస్తున్న రుణ సదుపాయాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేవలం రుణాలే కాకుండా గృహోపకరణాలకు సంబంధించి పలు ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ల సేవలు కూడా అందిస్తు న్నందుకు వారిని కొనియా డారు.10వ తరగతి చదువుకొని నిరు ద్యోగులుగా ఉన్న వారికి ఎల్ఐసి బీమా సంస్థలో ఉద్యోగ అవకాశాలు కూడా వారు కల్పిస్తున్నారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వెల్లడించారు.కార్యక్రమంలో టిడిపి అర్బన్ అధ్యక్షులు ఎంవి శేషయ్య, మెప్మా ఐబి అంకయ్య,16వ వార్డు కౌన్సిలర్ ప్రమీలమ్మ, ఆర్పీలు, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

సిపిఎం మహా సభల ప్రచార రథం.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని తోటపల్లి గూడూరు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం విస్తత ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రచార రథం ద్వారా విస్తత తోటపల్లి గూడూరు మండలంలోని అన్ని గ్రామాలలో రెండు రోజుల పాటు ప్రచారం చేయాలని సంకల్పించినట్లు తెలిపారు. ఈ మేరకు సిపిఎం రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 1 2 3 తేదీలలో నెల్లూరులో జరుగుతున్నాయని నరుకూరు సెంటర్లో ప్రచారం చేసినట్లు చెప్పారు. ఫిబ్రవరి మూడో తేదీ ఆత్మబస్టాండ్ నుంచి ప్రదర్శన అనంతరం విఆర్ సి గ్రౌండ్ లో భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పచ్చ మధు అధ్యక్షత వహించారు. నరుకూరు సెంటర్లో ప్రచార రథాన్ని కామ్రేడ్ వేగూరు వెంకయ్య జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా, మోచర్ల రాధయ్య, ఉండ్రాళ్ళ శీనయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి వెంకట శేషయ్య, నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు నాశన పరశు రామయ్య, వెంకట శేషయ్య, గణేష్, కందిపాటి రమణమ్మ, ప్రభావతమ్మ తదితరులు పాల్గొన్నారు.

వామ్మో..దోమలు..

ప్రజాశక్తి-నెల్లూరు:పట్టణంలోని నవాబుపేట, సంతపేట, స్టోనహౌస్‌పేట, ముత్తుకూరు సెంటర్ ప్రాంతాల్లో పారిశుధ్యం అధ్వానంగా ఉంది. అధికారులు స్పందించి వెంటనే పారిశు ధ్యానికి మెరుగుపరచాలని ఆయా ప్రాంతాల వాసులు కోరుతున్నారు.

జవహర్ భారతి కళాశాలలో అథ్లెటిక్ మీట్

ప్రజాశక్తి-కావలి

స్థానిక జవహర్ భారతి కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి యాన్యువల్ అథ్లెటిక్ మీట్ పోటీలు బుధవారం ఉదయం 9.00 గంటల నుండి డాక్టర్ డి.ఆర్. క్రీడా మైదానంలో అట్టహా సంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలలో జవహర్ భారతి డిగ్రీ, జూనియర్, నర్సింగ్ కళాశాలల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వోదయ రెక్టర్ శ్రీ దొడ్ల వినయ కుమార్ రెడ్డిపాల్గొని క్రీడా కారులను ఉద్దేశించి మాట్లాడుతూ జయా పజయాలు ముఖ్యం కాదని, పాల్గొనడం,ఆడటంముఖ్య మని తెలియజేశారు. కళాశాల కరస్పాండెంట్ శ్రీ వి. సుధాకర్ రెడ్డి ఈ సందర్భాన్ని పురస్కరిం చుకొని జవహర్ భారతి కళాశాల క్రీడలకు పుట్టినిల్లు అని క్రీడలలో రాణిం చడానికి కావలసిన సదుపాయాలు ప్రోత్సాహకాలు మనకుఉన్నాయని తెలియజేశారు. అనంతరం

బహుమతి అందజేస్తున్న దృశ్యం

కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ క్రీడల వల్ల విద్యార్థులలో శారీరక పటుత్వం వస్తుందని, తద్వారా వారిలో ఆత్మవిశ్వాసం, మనోధైర్యం ఏర్పడతాయని తెలిపారు. కార్యక్రమంలో జవహర్ భారతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. శామ్యూల్ రాజ్, జవహర్ భారతి నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్తేర్ బ్యులా, జవహర్ భారతి డిగ్రీ కళాశాల స్వయం ఉపాధి కోర్సుల సంచాలకులు డా. ఆర్. మాల్యాద్రి ఇంకా అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో డా. పి. ప్రసాద్ రెడ్డి నేతృత్వంలో జయప్రదంగా జరిగాయి.

రీ సర్వేకు రైతులు సహకరించాలి

ప్రజాశక్తి-కోవూరు

స్థానిక పంచాయతీలో ప్రస్తుతం జరుగుతున్న రీ సర్వే కార్యక్రమానికి ఆయా ప్రాంతాల్లోని రైతులు రీ సర్వే బృందానికి పూర్తిస్థాయిలో సహకరించాలని తహశీల్దార్ నిర్మలానందబాబా అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలో ప్రస్తుతం జరుగుతున్న భూముల రీ సర్వే కార్యక్రమాన్ని బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామ రెవెన్యూ అధికారి వారీగా ఈ సర్వే కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ముందు రోజే ఏ ప్రాంతంలో సర్వే చేస్తారో ఆ ప్రాంతంలోని రైతులకు ఈ సర్వేకు సంబంధించి సమాచారం ఇవ్వడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు తమవంతుగా ఈ సర్వే కార్యక్రమంలో

మాట్లాడుతున్న తహశీల్దార్ నిర్మలానందబాబా

పాల్గొని సర్వేకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించు కోవాలన్నారు కార్యక్రమంలో రీ డిప్యూటీ తహశీల్దార్ మధుసూదన్‌రావు, మండల సర్వేయర్ రమేష్ గౌడ్, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఫ్లైఓవర్ బ్రిడ్జిని పునఃప్రారంభించాలి

ప్రజాశక్తి-కావలి

గత ప్రభుత్వ హయాం కన్నా ముందే ప్రారంభమై ,మధ్యలోనే ఎందుకు ఆగిపోయిందో కూడా ప్రజలకు తెలియకుండా ,అర్ధాంతరంగా ఆగిపోయిన పెద్దపవనిరోడ్డు -,వైకుంఠ పురం - కలుగోలమ్మ గుడి వద్దఫ్లైఓవర్,(బిడ్జిని పున్ణప్రారంభించి యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని విశ్రాంత ప్రధానోపాధ్యాయిని చాకలకొండ .శారద పేర్కొన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాం లోనే ప్రారంభించబడిన బ్రిడ్జి కోసం కలుగోలమ్మ గుడిపక్కన గలరోడ్డు , పెద్దపవని రోడ్డు వెంట గల అనేక దుకాణాలను ,ఇళ్లను క్రమబద్ధీకరించారు.మానస సినిమా హాలు తో సహా బ్రిడ్జి నిర్మాణానికి రైల్వే ట్రాక్ కు ఇరు వైపులా దిమ్మెలు వేశారు.

అటువైపు రాకపోకలు స్తంభించి , నార్త్ జనతాపేట వీధులగుండా ట్రాఫిక్ విపరీతంగా పెరిగి వాహనదారులు , ఆర్టీసీ బస్సుల రాకపోకలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. నాటి కావలి టీడీపీ శాసనసభ్యులు బీద మస్తాన్ రావు జె.బి.కాలేజీ ప్రాంగణం వెనుక పెద్దపవని రోడ్డు - ఉదయగిరి రోడ్డు లను అనుసం ధానం చేస్తూ ' మినీ బైపాస్ రోడ్డు ను 'తాత్కాలిక పరిష్కారంగా నిర్మించారు. ఆ ప్రభుత్వ హయాంలో గానీ , తర్వాత వచ్చిన వైస్సార్సీపీ హయాంలో గానీ , అర్ధంతరంగా ఆగిపోయిన ఈ ఫ్లైఓవర్ బ్రిడ్జి పునర్నిర్మాణ విష యమే విస్మరించడం విచారకర మన్నారు.మరలా తెలుగుదేశం - కూటమి ప్రభుత్వం ఏర్పడి 8 నెల లైనా ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని గురించి పట్టించుకోక, ప్రజలు ,గ్రామస్తులు కావలి పట్టణంలోకి రాకపోకలకై తీవ్ర ఇబ్బ ందులు ఎదుర్కొంటూనే ఉన్నా ర న్నారు. ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని ప్రభుత్వం తక్షణమే చేపట్టి , యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు.

పశువైద్య శిబిరాలు ఉపయోగకరం

ప్రజాశక్తి-కోవూరు :మండలంలోని పోతిరెడ్డిపాలెం గ్రామంలో బుధవారం పశు వైద్య శిబిరాన్ని లేగుంటపాడు పశు వైద్యులు డాక్టర్ ప్రీతి సాల్మన్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా 75 గేదెలకు నట్టల నివారణ మందును, 52 దూడలకు నులిపురుగుల మందును 98 గొర్రెలకు బొబ్బర్లు జబ్బు రాకుండా టీకాలు, 170 కోళ్లకు టీకాలు వేయడం జరిగిందని తెలియజేశారు. అనంతరం ప్రభుత్వం ద్వారా వచ్చిన



మందులను పాడి రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో.పశు సహాయకులు, పాడి రైతులు పాల్గొన్నారు.

విక్టర్‌కు గౌరవ డాక్టరేట్

ప్రజాశక్తి-కావలి.

జనవరి 29 వ తేదీ బుధవారం విశాఖ పట్టణంలోని క్రైస్ట్ చర్చిలో 24 వ నేషనల్ ఇండిపెండెంట్ బిషప్ కౌన్సిల్ సమావేశం ఘనం గా జరిగింది ఈ కార్యక్రమంలో నిబ్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ మార్టిన్ కాట్రగడ్డ 'నిబ్ ' విశిష్టత వారు చేస్తున్న కార్యక్రమాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా బిషప్ ఎం.ఏ. పాల్, బిషప్ ఐజక్ దామెర్ల రాష్ట్ర క్రైస్తవ మైనారిటీ అధ్యక్షులు బొల్లవరపు జాన్ వెస్లీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కావలి వాసి బట్టేపాటి గిద్యోన్ విక్టర్ "త్రి డైమ్యాన్షనల్ ఆఫ్ మ్యాన్" అను అంశంపై రీసెర్చ్ చేసినందులకు గాను అంతర్జాతీయ డ్యాప్స్ ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ అందించిన గౌరవ డాక్టరేట్ తో సత్కరించారు.. ఈ సందర్భంలో నెల్లూరు క్రిస్టియన్ మైనారిటీ ఫారం అధ్యక్షులు పాడేటి థామస్ కావలి పాస్టర్ అధ్యక్షులు ఆకుల ఏసుబాబు షిఫ్ట్ టీం కోఆర్డినేటర్ కృపారావు కన్వీనర్ చంద్ర శేఖర్ మినిస్ట్రీకావలి వాసి విక్టర్ కు గౌరవ డాక్టరేట్అందజేశారు.జీసస్ పాల్ మినిస్ట్రీస్ పాస్టర్ జోసెఫ్ అభినందనలు తెలియజేశారు.

ఉద్యోగాలు పొందిన విద్యార్థులు

ఫస్ట్ సోర్స్ కంపెనీకి 13 మంది విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-కావలి.

కావలి పట్టణం కో-ఆపరేటివ్ కాలనీలోని ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాలలో జరిగిన ఫస్ట్ సోర్స్ కంపెనీ క్యాంపస్ ప్లేస్మెంట్స్ లో 13 మంది ఎమ్మెస్సార్ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. కళాశాల కరెస్పాండెంట్ గుంటుపల్లి రాజకుమార్ చౌదరి, ప్రిన్సిపల్ ఉమ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ కళాశాలలో ఫస్ట్ సోర్స్ కంపెనీ నిర్వహించిన ఎంపికలకు 40 మంది విద్యార్థులు హాజరు కాగా, వివిధ పరీక్షలు నిర్వహించిన అనంతరం 13 మంది ఎమ్మెస్సార్ కళాశాల విద్యార్థులు ఎంపిక కావటం జరిగిందని తెలిపారు. ఎంపికైన వారికి వార్షిక వేతనం రూ.3 లక్షలు గా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కంపెనీ హెచ్ఆర్ సుమిత్, అనిల్ కుమార్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యం చేపస్తున్న డాక్టర

పశు వైద్యఆరోగ్య శిబిరం

ప్రజాశక్తి-విడవలూరు: గడ్డితిని పాలిచ్చే మూగ జీవాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ వాణి శంకర్ బుధవారం విడవలూరు పశు వైద్యశాలలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో పశు వులకు సంబంధించిన వ్యాధులకు మందులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం రైతుల సమక్షంలో పశువులకు డి వార్మింగ్ ఇవ్వడం జరిగి ంది. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది రైతులు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సిపిఎం జెండావిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు

సిపిఎం రాష్ట్ర మహాసభల సందర్భంగా 31 డివిజన్ సిపిఎం శాఖ ఆధ్వర్యంలో రామకోటయ్య నగర్ సెంటర్లో సిపిఐ జెండాను సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు బి నాగేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు. సిపిఎం రష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 1, 2 3 తేదీల్లో నగరంలో జరుగుతున్నాయి. మహాసభల చివరి రోజైన ఫిబ్రవరి మూడో తేదీ ఆత్మబస్టాండ్ నుంచి సిపిఎం శ్రేణులు భారీ ప్రదర్శనగా విఆర్‌సి క్రీడా మైదానానికి చేరు కుంటారన్నారు.అనంతరం వి ఆర్ సి గ్రౌండ్ లో జరిగే భారీ బహిరంగ సభ సిపిఎం జాతీయ నాయకులు హాజరై ప్రసంగిస్తారని, కావున ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేసినారు. రూరల్ కమిటీ సభ్యులు బి నాగేశ్వర్ రెడ్డి, 31 డివిజన్ శాఖ కార్యదర్శి మల్లా సుధాకర్ , ఎస్‌కె. రహీం గంగాధర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

ప్రజాశక్తి -నెల్లూరు

డ్రైవర్స్ కాలనీ ప్రాంతంలోని పాలక సంస్థ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు భోజనం ప్లేట్లను పంపిణీ చేశారు. రిపబ్లిక్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ ఖాజా రహంతుల్లా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పాఠశాలలో చదివే విద్యార్థుల పట్ల ప్రధానోపా ధ్యాయులు అంకితభావంతో కేవలం విద్యను బోధించడమే కాకుండా విద్యార్థుల అవసరాలను గుర్తించి వారి సొంత నిధులతో విద్యార్థులందరికీ భోజనం ప్లేట్లు అందించడం అభినందనీయమన్నారు. పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ షేక్ సమ్రీన్ వైస్ చైర్మన్ షేక్ షబానా కమిటీ సభ్యులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అదనపు కమిషనర్ నందన్

పారదర్శకంగా ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి -నెల్లూరు

కార్పొరేషన్ పరిధిలోని జాఫర్ సాహెబ్ కాలువ నుంచి మైపాడు గేటు వరకు తాత్కాలికంగా ఏర్పాటు చేయు షాపులకు దరఖాస్తులు చేసుకొన్న వీధి వ్యాపారులకు టౌన్ వెండింగ్ కమిటీ ఆధ్వర్యంలో పారదర్శకంగా ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నామని అదనపు కమిషనర్ నందన్ తెలిపారు. కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. టౌన్ వెండింగ్ కమిటీ సభ్యులు, మెప్మా పి.డి.రాధమ్మ, బాలకష్ణ, మదన్ మిశ్రా పాల్గొన్నారు.

గళమెత్తి.. చిందేసి.. ఉర్రూతలూగించి..!

- ముగిసిన సాంస్కృతికోత్సవాలు
- గోరేటి 'వెంకన్న' జనపదం
- 'వీరతెలంగాణ' తట్టి లేపింది
- ప్రజా కళలకు జనం జేజేలు..

ప్రజా కళాకారులకు జనం జేజేలు పలికారు...మూడు రోజులపాటు గళమెత్తారు...గజ్జెకట్టి చిందేశారు...ప్రేక్షకులను ఉర్రూతలూగించారు...సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల సందర్భంగా మూడ్రోజులు నగరంలోని ముత్తుకూరు గేట్ (రుద్రరాజు సత్యనారాయణ) నగర్‌లో నిర్వహించిన సంహపురి సాంస్కృతికోత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి...చివరి రోజు ప్రముఖ అభ్యుదయవాది తెలంగాణ ఎంఎల్‌సి గోరేటి వెంకన్న ఆలపించిన జన పదాలు, నగరవాసులను ఉత్తేజ పరిచాయి.. భారీగా అభిమానులు తరలొచ్చారు.. సుందరయ్యకాలనీ కళాకారులు 'వీర తెలంగాణ 'నాటిక ప్రజలను తట్టిలేపింది. కమ్యూనిస్టు త్యాగాలు, దోపిడీదారుల అరచాకాలను కళ్లకు కట్టినట్లు చూపించారు.. విప్లవగీతాలు, భరతనాట్యం, కోలాటాలు, బండిగంటలు నాటిక విశేషంగా ఆకట్టుకున్నాయి. మూడు రోజులు ఉత్సహపూరిత వాతవరణంలో సాగిన ప్రజానాట్యమండలి సాంస్కృతోత్సవాలు విజయవంతంగా ముగిశాయి... ఎర్రజెండా విశిష్టత..సిపిఎం త్యాగాలను ప్రజలకు కళ్లకు కట్టినట్లు చూపించారు..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల సందర్భంగా నెల్లూరు నగరలోని ముత్తకూరు గేట్ (రుద్రరాజు సత్యనారాయణ) సెంటర్‌లో మూడ్రోజులు నిర్వహించిన సింహపురి సాంస్కృతికోత్సవాలు బుధవారం రాత్రి ఉత్తేజపూరిత వాతవరణంలో ముగిశాయి. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాలు విజయవంతమయ్యాయి. పిఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి అనిల్, అధ్యక్షులు మంగరాజు ప్రముఖ సీనియర్ గాయకులు జగన్ నేతృత్వంలో ఆలపించిన గీతాలు అలరించాయి. నెల్లూరు, ప్రకాశం, తిరుపతి జిల్లా కళాకారులు వివిధ కళారూపాలు ప్రదర్శించారు. తొలి రోజు ప్రముఖ నిర్మాత, దర్శకులు తమ్మారెడ్డి భరద్వాజ్, మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనేక కళారూపాలు నగర వాసులను ఉత్సాహ పరిచాయి. రెండో రోజు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి. రమాదేవి, మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రముఖ విప్లవగాయకులు జగన్ ఆలపించి "భరత ˘మాత ముద్దుబిడ్డ సుందరయ్య రా " అంటూ సాగిన గీతంలో ప్రేక్షకులు తన్మయత్నం చేసింది. ... ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు మంగరాజు పాడిన " ఏమవుతుందో నాదేశం...ఎటు పోతుందో నాదేశం " గీతంలో దేశ భక్తులను ఉత్సాహ పరిచింది...మూడో రోజు జగన్ ఆత్మను పలికించేది పాటు, తోపాటు ఆత్మకూరు చిన్నారుల "భూమికి పచ్చనా రంగేసినట్లు," నృత్యం.. నగరంలోని 16వ డివిజన్ గుర్రాలమడుగు సంఘం మహిళలు కోలాటం, ఎర్రజెండా.. ఎర్రజెండా ఎన్నియల్లో పాటకు సిపిఎం నాయకులు కాయం శీనయ్య, సూర్యనారాయణతోపాటు ఆ ప్రాంత నాయకులు కలిసి చిందేశారు.. నాటరాజ్ కళాక్షేత్రం చిన్నారు " మా తెలుగు తల్లికి మల్లెపూల దండ" " మన మాతృబాష తెలుగు.." పాటలకు శాస్త్రీయ నృత్యం చేశారు. వెంకటాచలం మండలం జాసఫ్‌పేట చిన్నారులు కోలాట నృత్యం అబ్బురపరిచింది. ఆత్మకూరు కళాకారులు 'ఏకలవ్య' నాటిక మానవ జాతి పరిణామ క్రమాన్ని చూపించింది. 16వ డివిన్ ఆటోడ్రైవర్లు డప్పుల విన్యాసాలు, ఆకట్టుకున్నాయి. సుందరయ్య నగర్ కళాకారుల 'వీర తెలంగాణ విప్లవ పోరాటం" నాటికి ప్రేక్షులను విశేషంగా ఆకట్టుకుంది. ఆనాటి పరిస్థితులను కళ్లకు కట్టినట్లు కళాకారులు నటించారు. తిరుపతి జిల్లా నుంచి వచ్చిన కళాకారుల బడిగంటలు నాటిక నగరవాసులను ఆలోజింపచేశాయి. కళాకారులకు జ్ఞాపికలు అందజేశారు.

సాంస్కృతికోత్సవాలలో విప్లవగీతాలకు నాట్యం జోడించిన గోరేటి వెంకన్న



విప్లవ గీతాలు ఆలపిస్తున్న ప్రజానాట్యమండలి కళాకారులు

సుందరయ్య కాలనీ కళాకారులు 'వీర తెలంగాణ' నాటికలో ఓ భాగం

16వ డివిజన్ మహిళల కోలాట నృత్యం

గోరేటి "వెంకన్న" జనపదం

ప్రముఖ అభ్యుదయవాది...ప్రజా వాగ్గేయకారులు గోరేటి వెంకన్నకు జనంనీరాజం పలికారు.. కమ్యూనిస్టు కళాకారులకు ప్రజల్లో అదరణ ఉంటుందని చూపించారు. ఆయన సభా స్థలికి రాగానే అనేక మంది ప్రజలు, కళాకారులు, చిన్నారులు, సిపిఎం నేతలు స్వాగతం పలికి, ఆయనతో కరచాలనం, ఫొటోలు తీసుకోడానికి ఆసక్తిచూపించారు. అటు తర్వాత సభలో ఆయన 50 నిమిషాలు గుక్కతిప్పు కోకుండా పాటలు, పాడుతూ నాట్యం చేస్తూ ప్రజలను విస్మయపరిచారు. కమ్యూనిస్టు పార్టీల విశిష్ట, ఎర్రజెండా పుట్టుక, ప్రస్తుత పరిస్థితులను పాట రూపంలో వివరించారు. జగతి ఉన్నంతవరకు కమ్యూనిజం ఉంటుందని...ఒక్కో కమ్యూనిస్టు కథ.. వంద రామాయణాలతో సమానం అంటూ ఆయన వివరించిన తీరు ప్రజలను ఆలోజింపచేసింది. సుందరయ్య, జక్కా వెంకయ్య, చంద్ర రాజేశ్వరరావు ఇలా ఎందరో కమ్యూనిస్టులు తమ జీవితాలు పేదలకు అంకితం చేశారంటూ పాటల రూపంలో చెప్పారు. శ్రమ విలువ, దోపిడీ వర్గాల తీరును వివరించారు. ప్రతి విషయాన్ని సూటిగా పాటల రూపంలో చెప్పడం ఆకట్టుకుంది. ఆయన కార్యక్రమం తరువాత ప్రజలు ఆయనను మరింతగా అభినందించారు. ప్రపంచంలో కమ్యూనిస్టుగా జీవించడం కంటే కష్టమైనదీ ఏమీలేదంటూ చెప్పుకొచ్చారు. ఆయన మాట్లాడి, పాటపాడినంత సేపు జనం చూస్తూ ఉండిపోయారు. మూడు రోజులుపాటు జరిగిన ఉత్సవాలు ఉత్సాహపూరిత వాతావరణంలో ముగిశాయి.